# వంతెన నిర్మాణం ఫిబ్రవరి నెల ఆఖరు వరకు పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల



కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్17: భద్రాచలం వద్ద అదనపు వంతెన నిర్మాణ పనులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం వద్ద వంతెన నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని వేగవంతం చేయాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి తాను 2015లో శంకుస్థాపన చేస్తే నేటి వరకు పనులను సాగదీస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణం పనులు ప్రారంభించాలని చెప్పారు వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులను తక్షణమే ప్రారంభించాలని చెప్పారు. దేవస్థానానికి దేశ, విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని భద్రాచలం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు మోడల్ డివైడర్లు, ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలం నుండి జగదల్పూర్ వరకు రహదారి పరిస్థితులను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు వద్ద వంతెన వెడల్పు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అప్రోచ్ రోడ్ నిర్మాణానికి మట్టి దొరకడం లేదని సైట్ ఇంజనీర్ చెప్పిన సమాధానం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని సమకూర్చుకోవాలని చంద్రమండలం నుంచి తీసుకొస్తారా అంటూ ప్రశ్నించారు. పనుల జాప్యంపై మూడుసార్లు తొలగించినప్పటికీ మీలో మార్పు రాలేదని చెప్పారు. పనులను జాప్యం చేయడం తగదని చెప్పారు 2015లో తాను, గడ్కరీ శంకుస్థాపన చేశామని అప్పటి నుండి ఇప్పటి వరకు పనులు జరుగుతునే ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఇంకా జాప్యం చేయక యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. 90 కోట్ల మంజూరు చేశామని వాటిలో 65 కోట్లు విడుదల కాగా 58 కోట్ల పనులు పూర్తి చేశామని ఇంకనూ 7 కోట్ల పనులు పెండింగ్ లో ఉన్నాయని సైట్ ఇంజనీర్ తెలిపారు. వంతెనతో పాటు రెండు వైపులా అప్రోచ్ రహదారి పనులు చేపట్టాలని చెప్పారు. పిలర్స్ పూర్తి అయ్యాయి కాబట్టి ఇంకా పనుల్లో జాప్యం చేయెుద్దని చెప్పారు. సంబంధిత అధికారులు, ఏజన్సీలు సమగ్ర నివేధికలతో కలెక్టర్ కార్యాలయానికి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబు, ఎన్ హెచ్ ఈ ఈ యుగంధర్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ రాం ప్రసాద్, ఆర్డిఓ మంగి లాల్, ఎన్ హెచ్ డి ఈ శైలజ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖని ప్రెస్‌క్లబ్ కొత్త కార్యవర్గం...!

### కోశాధికారిగా గడ్డం శ్యామ్ కుమార్
### కార్యనిర్వహక కార్యదర్శిగా కూసం శ్రీనివాస్..

పెద్దపల్లి జిల్లా: డిసెంబర్. 17 (వాయిస్ టుడే) గోదావరిఖని.. గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా పూదరి కుమార్, పందిల్ల శ్యాంసుందర్ గోదావరిఖని ప్రెస్ క్లబ్ కొత్త కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. మొత్తం 129 మంది సభ్యుల్లో 123 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాత్రి వరకు ఓట్ల లెక్కింపు నిర్వహించారు. అధ్యక్షులుగా పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా పందిళ్ల శ్యాంసుందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మాదాసు శ్రీనివాస్, గసిగంటి రవీందర్, సంయుక్త కార్యదర్శులుగా ఇజయగిరి సమ్మయ్య, వీరాగౌడ్, కోశాధికారిగా గడ్డం శ్యాంకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కూసం శ్రీనివాస్ తోపాటు మిగితా 11 మంది కార్యవర్గ సభ్యులుగా బొల్లం మధు బాబు, చందనాల రాజేష్, దబ్బెట శంకర్, జెట్టి రాము, కాశెట్టి శివలింగం, కోదాది కుమార్, కోలేటి భాస్కర్, మామిడి అశోక్, పి.బిక్షపతి, పెగడ కుమారస్వామి, రంగు రాజయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వెల్పుల నారాయణ, సహాయ అధికారులుగా పాలకుర్తి విజయ్ కుమార్, కే.చంద్రశేఖర్ వ్యవహరించారు.

## సంపు గుంతలో పడి చిన్న పాప మృతి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల మండలం కవేరమ్మపేట ప్రాంతానికి చెందిన గుండు వినోద్ కుమార్ కుమార్తె ఆదివారం అనగా ఈరోజు ఉదయం ఇంటిముందు ఆడుకుంటూ తల్లిదండ్రులు వారి పనులలో నిమగ్నమై ఉండగా ఇంటి ముందు ఉన్న సంపుగుంతలో పడి చనిపోయినట్టుగా కుటుంబ సభ్యులు తెలిపారు ఇంటి పరిసర ప్రాంతాలు అన్నీ కలియతిరిగారు కానీ సంపు గుంతలో ఆలస్యంగా చూశారు అప్పటికే పాప పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు కానీ అప్పటికే పాప మరణించినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు.

## అంతిమక్రియలకు ఆర్థిక సాయం అందించిన ద్యాప నిఖిల్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : ఉర్కొండ: మండలంలోని మాధారం గ్రామానికి చెందిన తెలుగు చంద్రయ్య, కటిక నిరంజన్, కొత్తపల్లి రమేష్, కటిక బాలమ్మ లు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు.స్థానిక సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (DNR) బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ...అండగా ఉండాలని లక్ష్యంతో ప్రతి బాధిత కుటుంబానికి ఐదు వేల రూ.5000/- చొప్పున మొత్తం 20,000 అందజేసిన ఈ సందర్భంగా DNR యువసేన సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తులకు, మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మండల ప్రజలు, గ్రామస్తులు బాధలో ఉన్నారు అంటే ముందుగా పిలిస్తే పలికే జననేత పేదల హృదయాలను గెలుచుకున్న ఆపద్బాంధవుడు , దాప్యా నికిల్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

పాములపర్తి వాయిస్ టుడే ప్రతినిధి : సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన చిన్న బోయిని వర్ధయ్య గత వారం క్రింద అనారోగ్యం తో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ఈరోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 4000 రూ.ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. వారితో పాటు స్థానికులు పాములపర్తి గ్రామ యూత్ అధ్యక్షుడు మురళి చెక్కల నర్సింలు చిన్న బోయిని మల్లేష్ మహేష్ తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో శాంతి యాగం!

జగదేవ్‌పూర్, డిసెంబరు 17: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయక్షేత్రంలో ఇటీవల మూడు రోజులపాటు శాంతియాగం నిర్వహించారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిద్దిపేట జిల్లా మర్క్యూక్ మండలం ఎర్రవల్లిలో ఉన్న తన ఫామ్‌హౌజ్‌లో ఎన్నికలకు ముందు కేసీఆర్ రాజశ్యామల యాగం, చండీయాగం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొద్దిరోజులకు.. వేద పండితులు నిర్ణయించిన ముహూర్తానికి శాంతియాగం నిర్వహించాల్సి ఉంది. ఈమేరకు డిసెంబర్ 10వ తేదీన ఆ యాగ నిర్వహణకు ముహూర్తం నిర్ణయించారు. కానీ, 9వ తేదీ రాత్రి కేసీఆర్ తుంటి ఎముక విరిగి ఆస్పత్రిలో చేరడంతో 10న యాగం జరగలేదు. నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా నిర్వహించాలని పండితులు సూచించడంతో 13వ తేదీన మొదలుపెట్టి.. కరీంనగర్ సహా పలుప్రాంతాలకు చెందిన 40 మంది వేదపండితులు ఈ శాంతియాగాన్ని నిర్వహించినట్లు తెలిసింది. 14న ఎమ్మెల్సీ కవిత, 15న కేసీఆర్ మనవడు హిమాన్షు యాగంలో పాల్గొన్నట్లు సమాచారం. 15వ తేదీ మధ్యాహ్నం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి యాగాన్ని ముగించారు. కరీనంగర్‌కు చెందిన వేద పండితులు ఒక మీడి యా ప్రతినిధికి చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చినట్లు తెలుస్తోంది.

## ముక్కోటి మహోత్సవాలకు భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు



కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్17: ముక్కోటి మహోత్సవాలకు భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఆదివారం దేవాలయం వద్ద ముక్కోటి మహోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలం విచ్చేయభక్తుల సౌకర్యార్థం టికెట్లు ఆన్లైన్ ద్వారా విక్రయిస్తున్నట్లు చెప్పారు.

భక్తులు వచ్చినట్లు ఆన్లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని ఆమె సూచించారు. 22న గోదావరిలో జరిగే స్వామి వారి తెప్పోత్సవం, 23న జరుగు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్టార్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి సెక్టారులో ఏర్పాట్లు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా రోడ్లపైకి వచ్చిన దుకాణాలను తొలగించాలని ఆమె సూచించారు. అనంతరం సెక్టారులను పరిశీలించి దేవస్థానం అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్పీ డాక్టర్ వినిత్ మాట్లాడుతూ టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు ఒక గంట ముందుగానే వారికి కేటాయించిన సెక్టారులకు చేరుకోవాలని సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆ రెండు రోజులు పాటు పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని భక్తులు గమనించి అధికారి యాత్రంగానికి సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు సీతారామనుజాచార్యులు, ఆర్డిఓ మంగిలాల్, మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మీ, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సజీవ దహనం

## సిలిండర్ పేలిన ఘటనలో మహిళా దుర్మరణం

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 17: నిర్మల్ జిల్లా బైంసా మండల్ కామల్ గ్రామంలో రాత్రి సిలిండర్ పేలి మహిళా సజీవ దహనం అయిన ఘటన కామల్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే అర్ధరాత్రి భజన కార్యక్రమాల నిమిత్తం భర్త బయటకు వెళ్లడంతో ఇంట్లో భార్య ఉండడంతో గ్యాస్ లీకై సిలిండర్ పేలి దుపతి బాయ్ 50 అనే మహిళ సజీవ దహనం అయింది ఇంటి సామాగ్రి పూర్తిగా కాలిపోయింది ఈ సంఘటనతో నియోజకవర్గమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది విషయం తెలుసుకున్న బైంసా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నారు ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జరిగిన సంఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధ్యత కుటుంబానికి నష్టపరిహారం మందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు



